క్లుప్తంగా

విశ్వకర్మ సంఘం కార్యవర్గం ఎన్నిక



భీమ్‌గల్: మండల కేంద్రంలో పట్టణ విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గజ్జల మోహన్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, కోశాధికారిగా లక్ష్మణ్ చారి, సలహాదారులుగా రావుట్ల సతీశ్, భూమేశ్వర్, గణపురం రమేశ్, ముత్తన్న ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



పెర్కిట్: ఆర్మూర్ మండలం మంథని గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు, వీడీసీ సభ్యులు బుధవారం ప్రారంభించారు. గ్రామంలోని యాదవ సంఘం నుంచి రంగనాయకుల స్వామి ఆలయం వరకు మెయినెటెన్స్ ఆఫ్ రూరల్ రోడ్స్ నిధులు రూ.85 లక్షలతో నిర్మాణ పనులు చేపట్టారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ నితీశ్, పుట్టింటి శ్రీనివాస్‌రెడ్డి, హోండ ముత్యం, వీడీసీ సభ్యులు ఏలేటి దేవ గంగారాం, బూస మల్లయ్య, నవీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ఉత్సవాలు ప్రారంభం



నందిపేట్: మండలంలోని కుద్వాన్‌పూర్‌లో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 11 వరకు నిర్వహించే ఉత్సవాలు కేదారీశ్వర ఆశ్రమం మంగిరాములు మహరాజ్ సమక్షంలో నిర్వహించనున్నట్లు ఆలయ, గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయంలో స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



బోధన్‌టౌన్: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని తెయూ రిజిస్ట్రార్ యాదగిరి అన్నారు. పట్టణంలోని రవి గార్డెన్‌లో బుధవారం ఉషోదయ డిగ్రీ విద్యాసంస్థల వార్షికోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువు ఒక్కటే కాదు మంచి ప్రవర్తన అవసరమని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ సూర్యప్రకాశ్, డైరెక్టర్లు దుష్యంత్, సునీత, రమణి, ప్రిన్సిపాళ్లు గంగాధర్, హరి, ప్రసాద్, ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు బసవేశ్వర జయంతి

రుద్రూర్: సులేమాన్‌నగర్ జీపీ పరిధిలోని గైని గుట్టలో ఉన్న స్వయంభూ బసవేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి జయంతిని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు పరమేశ్వర మహరాజ్ బుధవారం తెలిపారు. గురువారం భజన, సంకీర్తనలతో జయంతి కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. ఉత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



డిచ్‌పల్లి: ఆర్‌ఎంపీ– పీఎంపీ సీపీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా కట్టా అశోక్ ఇటీవల ఎన్నికయ్యారు. ఈసందర్భంగా బుధవారం పద్మశాలి సంఘం సభ్యులు, బ్రహ్మ విద్యాశ్రమం పీఠాధిపతి నిర్మలానంద స్వామి బుధవారం ఆయనను సన్మానించారు. హరికిషన్, లక్ష్మీనర్సయ్య, శ్రావణ్, మామిడాల రాములు తదితరులు పాల్గొన్నారు.

పనుల జాతర..

- చెరువులు, ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌లో మట్టి పూడికతీత
- డొంకేశ్వర్‌లో జోరుగా ఉపాధి పనులు
- అధిక సంఖ్యలో హాజరవుతున్న కూలీలు



అన్నారంలో కూలీల కోసం ఏర్పాటు చేసిన షెడ్



నికాల్‌పూర్‌లో పనులకు హాజరైన కూలీలు

డొంకేశ్వర్: ఉపాధి హామీ పనులు పేదలకు వరంలా మారాయి. ప్రభుత్వం దినసరి కూలిని రూ.300లకు పెంచడంతో వారికి కలిసి వస్తోంది. దీంతో వారికి చేసుకున్నంత ఉపాధి లభిస్తోంది. డొంకేశ్వర్ మండలంలో కూలీలు పెద్ద ఎత్తున పనులకు వెళ్తున్నారు. ఏ గ్రామంలో చూసినా పనుల జాతరే కనిపిస్తోంది. మండలంలో మొత్తం 13 జీపీలు ఉండగా, 10 జీపీలు ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ప్రాంతానికి ఆనుకుని ఉన్నాయి. పునరావాస గ్రామాలు కావడంతో వర్షా, చలికాలాల్లో చెరువులు ఎస్సారెస్పీ ముంపులోనే ఉంటాయి. ప్రస్తుతం వేసవిలో బ్యాక్ వాటర్ పూర్తిగా తగ్గిపోయి కిలో మీటర్ల మేర పచ్చిక మైదానాలు ఏర్పడ్డాయి. చెరువులు సైతం బయటపడ్డాయి. దీంతో ఈ ప్రాంతాల్లో ఉపాధి హామీ కింద పూడికతీత పనులు జోరుగా జరుగుతున్నాయి. ఎండలు తీవ్రమైన నేపథ్యంలో ఉదయం 6 నుంచి 10 గంటల వరకు గుంతలను తవ్వుతున్నారు. నల్లమట్టి ఉపయోగకరం కావడంతో రైతులు కూడా ట్రాక్టర్లలో తీసుకెళ్తున్నారు. పని జరుగుతున్న ప్రాంతాల్లో కూలీలకు షెడ్ నెట్లు, తాగునీరు, మెడికల్ కిట్లు సౌకర్యాలను అందుబాటులో ఉంచుతున్నారు. అత్యధికంగా నికాల్‌పూర్‌లో 300 మందికి పైగా కూలీలు ఉపాధి పనులకు హాజరవుతున్నారు. మండల వ్యాప్తంగా రోజుకు రెండువేల పైచిలుకు మంది పనులకు రావడం గమనార్హం.

గ్రామాల వారీగా హాజరైన కూలీలు..

నికాల్‌పూర్	293	జీజీ నడ్కుడ	180
మారంపల్లి	227	అన్నారం	161
దత్తాపూర్	208	కోమట్‌పల్లి	86
నూత్‌పల్లి	196	గాదేపల్లి	76
తొండాకూర్	196	గంగాసముందర్	75
సిర్పూర్	191	చిన్నయానం	70
డొంకేశ్వర్	186		

వసతులు కల్పిస్తున్నాం..

మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని ఉపాధి హామీ పనులు జరిగే చోట కూలీలకు అన్ని వసతులు కల్పిస్తున్నాం. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే కూలీలు మా దృష్టికి తేవాలి. హాజరు శాతం తగ్గకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు ఎప్పటికప్పుడు ఆదేశాలిస్తున్నాం.

– శ్రీనివాస్ రావు, ఎంపీడీవో

మోదీతోనే దేశం సుభిక్షం



ఎత్తొండలో ప్రచారం చేస్తున్న లక్ష్మీనారాయణ



బోధన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కోటగిరి/ ఆర్మూర్‌టౌన్/ బోధన్ టౌన్: మోదీ పాలనలోనే దేశం సుభిక్షంగా ఉంటుందని, మూడోసారి ప్రధానిగా మోదీ కావాలంటే ప్రజలు బీజేపీకి అండగా నిలవాలని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ అన్నారు. కోటగిరి మండలంలోని యాద్‌గర్‌పూర్, ఎత్తొండ గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఏముల అనిల్‌కుమార్, జగదీశ్, శంకర్, శ్యాం సుందర్, హన్మంతు, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని 16వ వార్డులో బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, నాయకులు పాల్కం వేణు, విజయ్ తదితరులు పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోని 35వ వార్డు సరస్వతీనగర్ కాలనీలో బీజేపీ జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 1, 4వ వార్డుకు చెందిన యువకులు, ఆటో యూనియన్ నాయకులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో పసులోటి గోపికిషన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి



కమ్మర్‌పల్లి: గత ఎన్నికల్లో పేదలను మోసం చేసి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీని ప్రజలు గద్దె దింపాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సారా సురేశ్ అన్నారు. మండలంలోని ఉప్లూర్‌లో ఉపాధి హామీ కూలీలతో బుధవారం సమావేశం నిర్వహించారు. బేటీ పడావో, బేటీ బచావో అంటూ నినాదం ఇచ్చిన పీఎం మోదీ మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అవమానపరిస్తే ఏం చేశారని ప్రశ్నించారు. ఎన్నికల వేళ జైశ్రీరాం అంటూ ఓట్లడగడానికి వస్తున్నారని మండి పడ్డారు. కార్యక్రమంలో జి కిషన్, అశోక్, సత్యక్క పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

ఆర్మూర్‌టౌన్: శ్రీరామునిపై, స్వామి వారి అక్షింతలపై అనుచిత వాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి హిందూ సమాజానికి బేషరుతుగా క్షమాపణ చెప్పాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో రామునిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి సద్బుద్ధి కలగాలని రాముని చిత్రపటానికి పూజలు చేశారు. కార్యక్రమంలో గాజుల దయానంద్, బోచ్కర్ నిఖిల్, అల్జాపూర్ అక్షయ్, కొంగి రవి, కత్తి శ్రీను, అరవింద్, ప్రేమ్, అజయ్, ప్రవీణ్, అభి భరత్, చరణ్, నాగేంద్ర, సతీశ్ పాల్గొన్నారు.



రాముడి చిత్రపటానికి పూజలు చేస్తున్న నాయకులు

సీఎం దిష్టిబొమ్మ దహనం

వర్ని: మోస్రా మండల కేంద్రంలో బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎన్నికల ప్రచార సభలో సీఎం రేవంత్‌రెడ్డి అయోధ్య రాముని అక్షింతలను అపహాస్యం చేయడం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రీతం, జగదీశ్, అశోక్, సతీశ్, సన్నీ, సాయి, త్రినాథ్ గౌడ్, మనోహర్, అరుణ్ పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి దేశ సంపద



రెంజల్: కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి దేశ సంపద తరలుతోందని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్ ఆరోపించారు. మండలంలోని వీరన్న గుట్టలో బీడీ కార్మికులతో బుధవారం సదస్సు నిర్వహించారు. పదేళ్ల నుంచి బీజేపీ దేశాన్ని నాశనం చేసిందని, మతోన్మాద విధానాన్ని ముందుకు తీసుకెళ్తోందని విమర్శించారు. ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నడ్పి నాగన్న, ఒడ్డెన్న, మోహన్, రమ్య, స్వప్న, సవిత, రుచిత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కాంగ్రెస్‌లో చేరిన వారితో సునీల్ రెడ్డి



పెర్కస్వామితో కాంగ్రెస్ నాయకులు

బోధన్‌టౌన్/ మోర్తాడ్/ భీమ్‌గల్: బోధన్ పట్టణంలోని మూడో వార్డుకు చెందిన బీఆర్‌ఎస్ మాజీ కౌన్సిలర్ పెర్క స్వామి కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మొయినొద్దీన్, కౌన్సిలర్ శరత్ రెడ్డి ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విష్ణు, కౌన్సిలర్ మీర్ నజీర్ అలీ, నాయకులు దాము తదితరులు పాల్గొన్నారు. ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన కుమ్మరి సంఘం సభ్యులు బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, పార్టీ మండల అధ్యక్షుడు సోమదేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు. భీమ్‌గల్ మండలంలోని మెండోరాకు చెందిన రెడ్డి సంఘం సభ్యులు, పట్టణ కేంద్రంలోని 6, 7వ వార్డుల బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి సునీల్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనలు బేఖాతరు చేస్తూ..



బోధన్‌టౌన్: భారీ వాహనాలు పట్టణంలో నుంచి కాకుండా శివారులోని బైపాస్ గుండా వెళ్లాలని నిబంధనలు ఉన్నా వాటిని బేఖాతారు చేస్తు రెండు భారీ వాహనాలు పట్టణం గుండా వెళ్లాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చలానాలు రాసే పోలీసులు, భారీ వాహనాలు పట్టణం గుండి వెళ్తే పట్టించుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పోలీసులు భారీ వాహనాలను బైపాస్ గుండా తరలేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బీజేపీలో చేరిక



బీజేపీలో చేరిన వారితో ఎంపీ అర్వింద్

బోధన్: పట్టణ కేంద్రంలోని 1, 4 వార్డులకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు బుధవారం జిల్లా కేంద్రంలో బీజేపీలో చేరారు. వీరికి ఎంపీ అర్వింద్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో ఆటో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు పోశెట్టి, నరేశ్, గణేశ్, శ్రీనివాస్, రాజు, జగదీశ్, శేఖర్, రాజు, శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు నామాల రాకేశ్, వినోద్, మల్లయ్య, ఆదిత్య, వరిమడ్ల నరేశ్, శ్రీకాంత్‌చారి, మహిపాల్, సంతోష్ నాయక్, రుద్ర లక్ష్మణ్, రాజేశ్వర్, సతీశ్, శంకర్‌పాటిల్, 70 మంది కార్యకర్తలు ఉన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి, పార్టీ ముఖ్య నాయకుడు పసుపులేటి గోపికిషన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు

సిరికొండ: మండల కేంద్రంతోపాటు చీమన్‌పల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకుడు డీఎం నింజే బుధవారం పరిశీలించారు. కేంద్రాల్లో సౌకర్యాలను తనిఖీ చేశారు. పోలింగ్ రోజున ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తదితరులు ఉన్నారు.

న్యాయవాదుల సంక్షేమానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

ఖలీల్‌వాడి: న్యాయవాదుల అభివృద్ధి, సంక్షేమం, సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. నగరంలోని వంశీ ఇంటర్నేషనల్ హోటల్‌లో బుధవారం కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 41ఏ మూలంగా కోర్టుకు ఉన్న అధికారాలను పోలీసులకు ధారాదత్తం చేయడంతో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి పార్లమెంటులో పోరాడుతానని అన్నారు. నిజామాబాద్ జిల్లా జ్యుడిషియల్ అధికార పరిధిలోనికి పాత విద్యాశాఖ కార్యాలయం చెందేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. మహేశ్‌గౌడ్, పొన్నం అశోక్‌గౌడ్, మాజీమంత్రి మండవ వెంకటేశ్వరరావు, రాజేశ్వర్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎల్ గౌడ్, సాయరెడ్డి, యూనిస్‌ఖాన్ పాల్గొన్నారు.

బోగస్ అని నిరూపిస్తే రాజీనామా చేస్తా



దూదిగాంలో మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి



చిక్కడపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

- ప్రచార సభల్లో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

బాల్కొండ: గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు తాను ప్రభుత్వం నుంచి మంజూరు చేసిన ప్రొసిడింగ్‌లు బోగస్ అని కాంగ్రెస్ నాయకులు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మెండోరా మండలం దూదిగాం, ముప్కాల్, బాల్కొండ మండల కేంద్రాల్లో బుధవారం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాను ఎన్నికలకు ముందు మంజూరు చేసిన పనులను నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారని ఆరోపించారు. దమ్ముంటే బోగస్ ప్రొసిడింగ్‌లుగా నిరూపించాలని సవాల్ విసిరారు. కేవలం ఎన్నికల కోసమే కాంగ్రెస్, బీజేపీలు రాజకీయం చేస్తున్నాయన్నారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రుద్రూర్ మండలంలో..

రుద్రూర్: మండలంలోని రాణంపల్లి, చిక్కడపల్లి, బొప్పాపూర్, సులేమాన్‌నగర్, రాయకూర్, సిద్ధాపూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు, నాయకులు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ నరోజి గంగారాం, తోట సంగయ్య, పత్తి లక్ష్మణ్, ఎన్ బాల రాజ్, అక్కపల్లి నాగేందర్, రమేశ్, సాయిలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం



సాలూరలో మాట్లాడుతున్న నాయకులు



వీరన్నగుట్టలో మాట్లాడుతున్న నాయకులు

బోధన్/ రెంజల్: ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని పార్టీ జిల్లా ప్రతినిధి అల్లె రమేశ్ అన్నారు. పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా సాలూర మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై వివరించారు. నాయకులు అల్లె జనార్దన్, భుయ్యాన్ సురేశ్, డిస్కో సాయిలు, ఇల్తెపు రమేశ్, గాండ్ల పెద్ద రాజేశ్వర్, కార్యకర్తలు పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని వీరన్నగుట్టలో కాంగ్రెస్ నాయకులు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్‌ఖాన్, నాయకులు ధనుంజయ్, సాయారెడ్డి, రాములు, బన్సీనాయక్, షౌకత్‌అలీ, వినోద్, కృష్ణ, దరంవీర్, సాయిబాబాగౌడ్, కార్తీక్, సాయిలు, ప్రభాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాముడి పేరుతో బీజేపీ రాజకీయం



కిసాన్‌నగర్‌లో మాట్లాడుతున్న అనిల్

బాల్కొండ: రాముడి పేరుతో బీజేపీ దేశ ప్రజలను మోసం చేస్తోందని మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. మండలంలోని కిసాన్‌నగర్‌లో బుధవారం నిర్వహించిన పద్మశాలి సంఘ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ రాముడి పేరుతో ఓట్లు అడుగుతోందని, గత ఎన్నికల్లో పేదలను మోసం చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అండగా నిలవాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు కపిల్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఖజీసాబ్ అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

హెన్రీ డునాంట్‌కు ఘన నివాళి

నిజామాబాద్‌నాగారం: రెడ్‌క్రాస్ సహ వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త హెన్రీ డునాంట్ కు సంస్థ సభ్యులు ఘన నివాళి అర్పించారు. నగరంలోని రెడ్‌క్రాస్ భవనంలో బుధవారం ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం, హెన్రీ డునాంట్ జన్మదినం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా లీగల్ సర్వీసెస్ కార్యదర్శి పద్మావతి హాజరై, డునాంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా రెడ్‌క్రాస్ గణనీయమైన సేవలను అందిస్తూ రాష్ట్రస్థాయిలోనే బంగారు పతకాలు అందుకొని ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం బాల్‌భవన్‌లో మంగళవారం చిన్నారులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఇందూర్ మదర్‌హుడ్ ఆస్పత్రి సౌజన్యంతో ప్రచురించబడిన 'వడ దెబ్బ నివారణ, జాగ్రత్తలు' కరపత్రాలు విడుదల చేశారు. జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ బస్సా ఆంజనేయులు, తోటరాజశేఖర్, పురుషోత్తంరెడ్డి, సంస్థ ప్రతినిధులు కరిపే రవీందర్, అరుణ్‌బాబు, నీలి రాంచందర్, శ్రీశైలం, రవీందర్, బాబా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పోచయ్య, రామకృష్ణ, ప్రభాకర్, సుమిత పాల్గొన్నారు.

రైతులను మోసం చేశారు



నందిపేట్: పసుపు బోర్డు, పంటలకు మద్దతు ధర విషయంలో ఎంపీ అర్వింద్ విఫలమయ్యారని రైతు ఐక్యకార్యచరణ కమిటీ సభ్యులు మంథని గంగారాం, వి. ప్రభాకర్, మాజీ సర్పంచ్ సాయన్న అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రైతు ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీని ఓడించాలని కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బొల్లం దేవారం, మంద మహిపాల్, ఆనంద్, లింగారెడ్డి, కె.గంగాదర్, నరేందర్, రైతులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

- స్క్రీన్-1 – మంజుమ్మల్ బాయ్స్ - 01.05, 7.00; టిల్లు స్క్వేర్ - 4.00; శబరి (తెలుగు) - 10.15
- స్క్రీన్-2 – ప్రసన్నవదనం (తెలుగు)- 12.40, 6.40, 9.45; మంజుమ్మల్ బాయ్స్ - 3.45
- స్క్రీన్-3 – ఆ ఒక్కటీ అడక్కు - 12.30, 3.25, 6.20, 9.15
- స్క్రీన్-4 – బాక్ (తెలుగు)- 12.00, 3.10, 6.20, 9.30